# వరంగల్ వాయిస్

Evening Daily

సంపుటి : 04 | సంచిక : 332
పేజీలు : 08 | వెల: రూ.5/-

శనివారం
అక్టోబర్ 17, 2025

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net





8లో..

## ర్యాలీలో కుప్పకూలిన కార్పొరేటర్

- హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు
- నిలకడగా గుండేటి నరేందర్ ఆరోగ్యం

# బంద్ సక్సెస్..



- 42శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్
- పార్టీలకు అతీతంగా నిరసనలు, ఆందోళనలు
- డిపో దాటని ఆర్టీసీ బస్సులు
- పలు ప్రాంతాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు
- కదంతొక్కిన జేఏసీ ప్రతినిధులు
- అడుగడుగునా పోలీసుల భారీ బందోబస్తు

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ జేఏసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బంద్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో సక్సెస్ అయింది. మేమెంతో మాకంత.. రిజర్వేషన్లు ఎవరిచ్చే భిక్ష కాదు.. అది హక్కు అన్న నినాదంతో పార్టీలకు అతీతంగా నిరసనలు, ఆందోళనలు నిర్వహించారు. వ్యాపార, వాణిజ్య వర్గాలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ బీసీ జేఏసీ ప్రనినిధులు కదం తొక్కారు. పలు ప్రాంతాలలో మోటార్ సైకిల్ ర్యాలీలు నిర్వహించారు. రహదారులపై మానవ హారాలు నిర్వహించి రిజర్వేషన్లకు మద్దతుగా నినాదాలు చేశారు. దీంతో ఉదయం నుంచి బస్సులు రోడ్డెక్కలేదు. దుకాణాలు తెరుచుకోలేదు. పెట్రోల్ బంక్ లు మూతపడ్డాయి. అన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు మూతపడ్డాయి. పాఠశాలలు, కళాశాలలకు ముందస్తుగానే సెలవు ప్రకటించారు. అత్యవసర విభాగాలు మినహా అన్నీ వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేవరకు అలుపెరుగని పోరు చేయాలని బీసీ జేఏసీ పిలుపునిచ్చింది. ఇది అంతం కాదు.. ఆరంభం అంటూ ప్రకటించారు.

- వరంగల్ వాయిస్ నెట్ వర్క్

వివరాలు2లో..



8లో..

## సేంద్రియ రైతులకు సదుపాయాలు కల్పించాలి

- కలెక్టర్ స్నేహ శబరీష్ కు వినతి

## పిడికిలెత్తిన సకల జనులు

- 'పోరు'కు 'జై'కొట్టిన బీసీ బిడ్డలు..
- కదం తొక్కిన విద్యార్థులు



8లో..



## బీసీల పాపం.. బీజేపీకి తగులుద్ది

- రాష్ట్ర మంత్రి కొండా సురేఖ




# బంద్ సక్సెస్..

- 42శాతం రిజర్వేషన్ల అమలుకు డిమాండ్
- పార్టీలకు అతీతంగా నిరసనలు, ఆందోళనలు
- డిపో దాటని ఆర్టీసీ బస్సులు
- పలు ప్రాంతాల్లో మోటార్ సైకిల్ ర్యాలీలు
- కదంతొక్కిన జేఏసీ ప్రతినిధులు
- అడుగడుగునా పోలీసుల భారీ బందోబస్తు








**వరంగల్ వాయిస్ నెట్ వర్క్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా బంద్ సక్సెస్ అయింది. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో రాష్ట్ర బంద్ కు బీసీ జేఏసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలవారు బంద్ లో పాల్గొన్నారు. జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 9 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇచ్చింది. దీంతో బీసీల రాజకీయ ఎదుగుదలకు గండి పడిందనే భావనతో బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్త బంద్ ను ప్రకటించింది. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు, న్యాయవాదులు, విద్యా సంస్థలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు బీసీలకు మద్దతుగా బంద్ లో పాల్గొన్నారు.

## బీసీ అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం..

### - ఎమ్మెల్యే నాయిని

బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ ప్రకటించారు. బంద్ లో భాగంగా శనివారం కాకతీయ యూనివర్సిటీలోని జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన నాయిని అనంతరం పార్టీ నేతలతో కలిసి కాకతీయ యూనివర్సిటీ చౌరస్తా నుంచి ములుగు రోడ్డు చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలన్న మా నిర్ణయం సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్యానికి అద్దంపట్టే నిర్ణయం అన్నారు. ఇది మాటలతో కాదు, మన కృషితో, సంకల్పంతో సుస్పష్టంగా చూపిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సాహసోపేత నిర్ణయానికి పార్లమెంట్ లో మద్దతు ఇవ్వడం బీజేపీ ప్రభుత్వ బాధ్యత అన్నారు. కానీ వారు మౌనం తప్ప మరోది చూపలేదని విమర్శించారు. ఇది బీసీ వర్గాల పట్ల వారికున్న వ్యూహాత్మక నిర్లక్ష్యం అని దుయ్యబట్టారు.ఇప్పుడు ఇది కేవలం బీసీ ల సమస్య కాదు. ఇది భారత ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలన్న ప్రతి ఒక్కరి బాధ్యతఅన్నారు. అందుకే నేడు బీసీ జాక్ పిలుపు మేరకు, తెలంగాణ బంద్ లో పాల్గొంటూ సంఘీభావం ప్రకటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్ రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, విజయశ్రీ రాజాలి, ఆర్టీఏ సభ్యులు పల్లకొండ సతీష్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బీసీ సంఘాల నేతలు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామా..

### - బీజేపీ

జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
బీసీ రిజర్వేషన్ అమలులో కాంగ్రెస్ ది రాజకీయ ప్రేమ మాత్రమేనని, అమలులో ఆ పార్టీకి చిత్తశుద్ధి లేదని వరంగల్ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవి కుమార్ ఆరోపించారు. శనివారం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శ్రేణులు వరంగల్ నగరంలో శాంతియుతంగా బంద్ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గంట రవికుమార్ మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ఏమైందని ప్రశ్నించారు. బీసీపై రేవంత్ రెడ్డి సర్కారుది కపట ప్రేమ అని విమర్శించారు. నాడు జయలలిత తమిళనాడులో 9వ షెడ్యూల్ ప్రకారం 58 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయలేదా అంటూ గంట నిలదీశారు. గవర్నర్ వద్ద బిల్లు పెండింగ్ లో ఉండగానే, జీవో తీయడమే ప్రభుత్వం అసలు కుట్ర బయట పడిందన్నారు. రిజర్వేషన్ల పేరిట బీసీలను మోసం చేసి, రాజకీయ లబ్ధి పొందాలని చూసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన చేతగాని తనాన్ని ఇతర పార్టీలపై బురదజల్లే ప్రయత్నం చేసి, రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారు. బంద్ కు సహకరించిన అన్ని వ్యాపార, వాణిజ్య, విద్య రంగాలకు రవికుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## మేమెంతో... మాకంత..

### - ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

మేమెంతో... మాకంత అన్న నినాదంతో బీసీలు కదం తొక్కాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. తొలుత స్వామి వివేకానంద విగ్రహం నుంచి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించి బీసీలకు మద్దతుగా షాపులను బంద్ చేయించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం బీసీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ సంఘాల నాయకులతో మానవహారం నిర్వహించారు. రోడ్డుపై బైఠాయించి నినదించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు యూత్, మహిళ కాంగ్రెస్ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల, బీసీ సంఘం, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంద్ లో న్యాయవాదులు..

తరతరాలుగా చాకిరి చేస్తున్న బీసీ కులాలకు న్యాయంగా దక్కాల్సిన వాటా సాధన పోరాటంలో న్యాయవాదులు ముందుండాలని, తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వీరోచిత పోరాటం చేసిన న్యాయవాదులు బీసీ రిజర్వేషన్ల సాధనలో కూడా ముందుండాలని వరంగల్, హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వలస సుధీర్, పులి సత్యనారాయణలు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం శనివారం నిర్వహించిన బంద్ సందర్భంగా వరంగల్ జిల్లా కోర్టు ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం సిద్ధించి 80 ఏండ్లు కావస్తున్నపటికీ ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ సమాజమైన బీసీలకు పాలనలో వాటా లేకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, తీగల జీవన్ గౌడ్, ఆనంద్ మోహన్, గునిగంటి శ్రీనివాస్, మైదం జయపాల్, చింత సాంబశివరావు, ఇజ్జగిరి సురేష్, కూనూరు రంజిత్ గౌడ్, గుడిమల్ల రవికుమార్, గంధం శివ, వేణుగోపాల్, లడే రమేష్, నల్ల పరమాత్మ, జగన్ మోహన్ రెడ్డి, జి.విద్యాసాగర్ రెడ్డి, రామగౌని నర్సింగరావు, వసంత్, యాక స్వామి, డి.సునీల్, చింత నిఖిల్, రామనాథం, మర్రి రాజు, రాచకొండ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




బీసీ ఇంటలెక్టువల్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కూరపాటి రమేష్, వరంగల్ ఉమ్మడి జిల్లా చైర్మన్ కొంగ వీరాస్వామి, కుడా మాజీ చైర్మన్ సంఘం శెట్టి సుందర్ రాజ్ యాదవ్, డాక్టర్ లక్ష్మిప్రసాద్, వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, శ్రీధర్ రాజు, పెరమాండ్ల వెంకటేశ్వర్లు, సీపీఐ నాయకులు చుక్కయ్య, డాక్టర్ విజయలక్ష్మి, సుశీల తదితరులు ధర్నా వద్దకు వచ్చి సంఘీభావం తెలిపి బీసీల ఐక్య ఉద్యమాలు వర్ధిల్లాలని, పార్లమెంటులో రిజర్వేషన్ల

# బీసీ రిజర్వేషన్ల కోసం పద్మశాలీల బైక్ ర్యాలీ

◆ నర్సంపేటలో బంద్ ప్రశాంతం



**వరంగల్ వాయిస్, నర్సంపేట :** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో బీసీ అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది. 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట జరుగుతున్న ఈ ఆందోళనకు నర్సంపేటలో ప్రజలు, రాజకీయ పార్టీలు, విద్యార్థి, ప్రజా సంఘాల నుంచి పూర్తి మద్దతు లభించింది. అఖిల భారత పద్మశాలి సంఘం, నర్సంపేట యూనిట్ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా కొనసాగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గాజుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి రాంపెల్లి లింగమూర్తి నాయకత్వంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. పద్మశాలీలు మాట్లాడుతూ బలహీనవర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లేకపోవడం, స్థానిక సంస్థల్లో ఉన్న రిజర్వేషన్లు కూడా తగ్గడం వలన బీసీలకి రాజకీయ అవకాశాలు దక్కడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు ముఖ్య అంశాలను ప్రస్తావించారు. అధ్యక్షుడిగా గాజుల సాంబయ్య బీసీల శ్రేయస్సు కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, రిజర్వేషన్లు సాధించేవరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు. ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ 'బంద్ ఫర్ జస్టిస్'కు మద్దతు తెలిపిన ప్రజలు, వ్యాపారవేత్తలు, విద్యార్థులు బీసీ సమాజ ఐక్యతను చాటారని కొనియాడారు. జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ రాంపెల్లి లింగమూర్తి స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తేనే బీసీ సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బంక పరమేష్, ఆడెపు చంద్రశేఖర్, వడిచర్ల సమ్మయ్య, బాసాని సుదర్శన్, ఆడెపు రమేష్, సామల కమలాకర్, సామల రాజు, బలభద్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరులో బంద్ సంపూర్ణం



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** బీసీ జేఏసీ పిలుపు మేరకు చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' కార్యక్రమం ఆత్మకూరు మండలంలో విజయవంతంగా, సంపూర్ణంగా ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ బంద్ జరిగింది. ఉదయం 7 గంటల నుంచే ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ ఆధ్వర్యంలో, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం సహా అఖిలపక్ష నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు మండల కేంద్రానికి చేరుకున్నారు. వీరు దుకాణాలు, వర్తక వాణిజ్య సముదాయాలు, స్కూళ్లు, కాలేజీలు, బ్యాంకులు, పెట్రోల్ బంకులను స్వచ్ఛందంగా మూసివేయించారు. అనంతరం పాత బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అఖిలపక్షం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులతో కలిసి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నద్దునూరి రఘు మాదిగ, అర్షం సుధాకర్ మాదిగ, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు మిర్యాల కుమార్, ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, దళిత బహుజన జిల్లా నాయకుడు మోరే ఐలయ్య, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సముద్రాల రవి తదితరులు పాల్గొన్నారు.

# మెపా ఆధ్వర్యంలో ర్యాలీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ సంఘాలు శనివారం రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' విజయవంతమైంది. ఈ బంద్‌లో మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) క్రియాశీలకంగా పాల్గొని మద్దతు తెలిపింది. మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు హన్మకొండలో జరిగిన ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గోనెల విజేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో ముదిరాజ్‌ల వాటానే అధికమని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తే ముదిరాజ్‌లకే ఎక్కువ మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కార్యదర్శి నీరటి రాజు ముదిరాజ్, హనుమకొండ యూత్ విభాగం అధ్యక్షుడు గోనెల సాగర్ ముదిరాజ్, యూత్ ప్రధాన కార్యదర్శి గోనెల దేవేందర్ ముదిరాజ్, ఎనిమిదవ డివిజన్ ఉపాధ్యక్షుడు మునిగల సదానందం ముదిరాజ్, గందపల్లి రాజేష్ ముదిరాజ్, గోనెల శ్రావణ్ ముదిరాజ్, గందపల్లి రవి ముదిరాజ్, కంకణాల శ్రీకాంత్ ముదిరాజ్, మెపా కార్యవర్గ సభ్యుడు ఆళ్ల నరేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొని బంద్‌ను విజయవంతం చేశారు.

# బీసీ రిజర్వేషన్లపై బీజేపీ కుట్ర



**వరంగల్ వాయిస్, పరకాల :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు పరకాలలో కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు తెలిపింది. బీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బంద్‌ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అసెంబ్లీలో 42% రిజర్వేషన్ల బిల్లును ఆమోదించి గవర్నర్, కేంద్ర ప్రభుత్వానికి పంపినా, బీజేపీ మాత్రం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు ఒంటేరు రామ్మూర్తి (ఎక్స్ ఎంపీపీ), బొచ్చు చందర్, పావుశెట్టి వెంకటేశ్వర్లు (ఎక్స్ ఎంపీపీ), మెరుగు శ్రీశైలం గౌడ్, మడికొండ సంపత్ కుమార్, బండి సదానందం గౌడ్, పసుల రమేష్, ఒంటేరు శ్రావణ్ కుమార్, పోరండ్ల వేణు, మంద నాగరాజు, మడికొండ శీను, పాడి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై మొసలి కన్నీరు కార్చొద్దు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకై బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపునకు మద్దతుగా డోర్నకల్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ లక్ష్మీ నారాయణ వ్యాస్ పాల్గొన్నారు. అనంతరం ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ముత్యాలమ్మ గుడి సెంటర్ వద్ద ఆయన మాట్లాడుతూ బీసీలపై బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కపట నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీనామా చేసి, ఒక బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబ పాలన కొనసాగించిన బీఆర్ఎస్ నేడు బీసీ నినాదంతో ప్రజలను మభ్యపెడుతోందని విమర్శించారు. తెలంగాణలో కాబోయే సీఎం బీసీ అని డిక్లరేషన్ ఇచ్చింది కేవలం బీజేపీ మాత్రమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రెహమాన్, గణేష్ నాయక్, దేవ, కాపారబోయిన కృష్ణ, సుమన్, జయరాజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్షం నిరసన ర్యాలీ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా రాష్ట్ర హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం శాయంపేట మండలంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. కాంగ్రెస్, బీఆర్ఎస్, సీపీఐ, ఎంసీపీఐయూతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు బంద్‌లో చురుకుగా పాల్గొన్నారు. వారు మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, వ్యాపార వాణిజ్య సముదాయాలను మూసివేయించి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ సెంటర్‌లో బీసీ నినాదాలు చేస్తూ నాయకులు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, బీసీల హక్కుల సాధన కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. బంద్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాసాని చంద్రప్రకాష్, దూదిపాల బుచ్చిరెడ్డి, చిందం రవి, మారేపల్లి రవీందర్, చల్ల చక్రపాణి, పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, వైనాల కుమారస్వామి, బాసాని రవి, నిమ్మల రమేష్, వరదరాజు, చిరంజీవి, రేణిగుంట్ల సదయ్య, దుబాసి కృష్ణమూర్తి; బీఆర్ఎస్ నాయకులు గుర్రం రవీందర్, నిమ్మల మహేందర్, భగీరమేష్, పొడిశెట్టి గణేష్, కొత్తగట్టు సాయి, సారయ్య; ఎంసీపీఐ నాయకులు వంగరి సాంబయ్య; సీపీఐ నాయకులు బత్తిని సదానందం, అనుకారి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో స్తంభించిన జన జీవనం



**వరంగల్ వాయిస్, గణపురం :** తెలంగాణ బీసీ జేఏసీ పిలుపు మేరకు శనివారం చేపట్టిన రాష్ట్ర బంద్ గణపురం మండల కేంద్రంలో సంపూర్ణంగా విజయవంతమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌కు మద్దతుగా మండల వ్యాప్తంగా ప్రజలు బంద్‌లో పాల్గొన్నారు. బంద్‌కు మద్దతుగా చిన్న, పెద్ద వ్యాపార సంస్థల యజమానులు స్వచ్ఛందంగా తమ షాపులను, వర్తక సముదాయాలను మూసివేశారు. ఆర్టీసీ బస్సులు పూర్తిగా నిలిచిపోవడంతో బస్టాండ్‌లు వెలవెలబోయాయి. ప్రధాన రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. బస్సులు నడవకపోవడం వలన ప్రభుత్వ కార్యాలయాలకు, ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావాల్సిన పలువురు ఉద్యోగులు విధులకు గైర్హాజరయ్యారు. బంద్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ జేఏసీ నాయకులు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై రేఖ అశోక్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# దామెరలో బీసీ బంద్ ప్రశాంతం



**వరంగల్ వాయిస్, దామెర :** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాలు శనివారం ఇచ్చిన తెలంగాణ బంద్‌కు దామెర మండలంలో సంపూర్ణ మద్దతు లభించింది. మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దురిశెట్టి భిక్షపతి ఆధ్వర్యంలో ఈ బంద్ ప్రశాంతంగా జరిగింది. బంద్‌కు మద్దతుగా మండలంలోని వాణిజ్య సంఘాలు, వ్యాపారవేత్తలు, పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేసి నిరసనలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సదిరం పోశయ్య, పోలేపాక శ్రీనివాస్, రాయ కొమురయ్య, యూత్ అధ్యక్షుడు సుధాకర్, వేణు, రవికుమార్, వినోద్, హరీష్, రతన్ కుమార్, జితేందర్, ప్రశాంత్, రజనికర్, శివకుమార్ పాల్గొన్నారు.

# ఎస్‌జీఎఫ్‌ఐ కరాటేలో మణి అకాడమీ విద్యార్థుల జయభేరి

**నాలుగు పతకాలు, రాష్ట్రస్థాయికి ఎంపిక**

**కోచ్ గడదాసు మణికంఠ హర్షం**




**వరంగల్ వాయిస్, వరంగల్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జీఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో గురువారం, శుక్రవారం జరిగిన బాల బాలికల కరాటే పోటీల్లో మణి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు మరోసారి తమ సత్తా చాటారు. అకాడమీకి చెందిన మొత్తం నలుగురు క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీల్లో మొదటి స్థానం సాధించి, వికారాబాద్‌లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ప్రముఖ మార్షల్ ఆర్ట్స్ కోచ్ మణికంఠ ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయం సాధించిన విద్యార్థులు అండర్-14 కుమిటే విభాగంలో సత్తా చాటారని తెలిపారు. రాష్ట్రస్థాయికి సైదా హోరియా, వలబోజు హాసిని, పూస సాయి మల్లికా తో పాటు వేల్పుల వికాస్ యాదవ్ ఎంపికైనట్లు పేర్కొన్నారు. మణి మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు ప్రతి సంవత్సరం ఎస్‌జీఎఫ్‌ఐ సెలెక్షన్స్‌లో స్థానం సంపాదించి మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నారని కోచ్ మణికంఠ పేర్కొన్నారు. విజేతలను, కోచ్ మణికంఠను జిల్లాలోని ప్రముఖులు, పాఠశాల యాజమాన్యాలు, క్రీడాభిమానులు అభినందించారు.

# విగ్రహాల ప్రతిష్టాపనకు విరాళం

**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కాలం నాటి ప్రఖ్యాతిగాంచిన శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో వచ్చే కార్తీక మాసంలో ప్రతిష్టాపన మహోత్సవం జరగనుంది. నవంబర్ 13, 14, 15, 16 తేదీల్లో గణపతి, శివలింగ, నవగ్రహ, అష్ట బలిపీఠ ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ మహోత్సవంలో భాగంగా, స్థానిక గణపురం మండల కేంద్రానికి చెందిన సీఐ బూర రజిత - రాజగోపాల్ గౌడ్ దంపతులు తమ వంతుగా రూ.10,116 విరాళాన్ని ఆలయ కమిటీకి అందించారు. ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ ఈ నగదును స్వీకరించారు. విరాళం అందించిన దాతలకు ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్, భటిక స్వామి, బూర రాజగోపాల్ గౌడ్, మాదాసు మొగిలి గౌడ్, మాదాసు అర్జున గౌడు, ఉయ్యాల బిక్షపతి గౌడ్, దయ్యాలభద్రయ్య, పాండవుల భద్రయ్య, మోటపోతుల రాజన్న గౌడ్, గోరంటల రాజన్న గుప్త తదితరులు పాల్గొన్నారు.

# లాదెల్లలో ఉచిత ఆరోగ్య శిబిరం



**వరంగల్ వాయిస్, దామెర :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా, దామెర మండలంలోని లాదెల్ల గ్రామం రూరల్ హెల్త్ సెంటర్లో శనివారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ముఖ్యంగా బీపీ, షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. రెడ్ క్రాస్ చైర్మన్, పాలకవర్గం మాట్లాడుతూ లాదెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ ఉచిత ఆరోగ్య శిబిరం ద్వారా మొత్తం 62 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె. కిషన్ రావు, డా. మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ. గంగాధర్, సతీష్, శ్రీకాంత్, నర్సింహా చారి, కిట్స్ వరంగల్ విద్యార్థి జి. వర్షిత్, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని సేవలను వినియోగించుకున్నారు.

# మానసిక దివ్యాంగులకు ఉచిత సైకియాట్రిక్ సేవలు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మానసిక దివ్యాంగుల కోసం డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ , హనుమకొండ ఆధ్వర్యంలో మల్లికాంబ మనోవికాస కేంద్రంలో ఉచిత సైకియాట్రిక్ సేవలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా జడ్జి డాక్టర్ కె. పట్టాభి రామారావు విచ్చేసి సేవలను ప్రారంభించారు. గౌరవ అతిథులుగా అనురాగ్ సొసైటీ చైర్మన్, కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, డీ.ఎల్.ఎస్.ఎ. సెక్రటరీ క్షమాదేష్ పాండే పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి డాక్టర్ పట్టాభి రామారావు మాట్లాడుతూ మానసిక దివ్యాంగులకు సాధారణ పౌరుల మాదిరిగానే ప్రతి హక్కు ఉంటుందన్నారు. వారి ఆరోగ్య అవసరాల దృష్ట్యా సైకియాట్రిక్ సేవలు చాలా అవసరమని, అందుకే హెల్త్ డిపార్ట్‌మెంట్ సహకారంతో జిల్లాలోని ప్రతి దివ్యాంగుల ఆశ్రమంలోని పిల్లలకు ఈ సేవలను ఉచితంగా అందించేందుకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే, దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం చేయాలని, న్యాయపరమైన సేవలు అవసరమైతే ఉచితంగా అందిస్తామని హామీ ఇచ్చారు. కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ, మానసిక దివ్యాంగుల సేవ విశ్వమానవ సేవతో సమానమని కొనియాడారు. ఈ ఉచిత వైద్య సేవలు పిల్లల్లో మంచి మార్పు సాధ్యపడేందుకు దోహదపడతాయని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు. పిల్లలతో ఆత్మీయంగా మాట్లాడి, ప్రేమ, ఆప్యాయత పంచుకుంటూ వారిని పలకరించారు.



డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రటరీ క్షమా దేష్ పాండే మాట్లాడుతూ అవసరార్థులకు ఉచిత న్యాయ సదుపాయాలు అందిస్తామని పునరుద్ఘాటించారు. దివ్యాంగులను గౌరవించడం, ప్రేమించడం మన సంస్కారానికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఎటువంటి న్యాయ సహాయం కావాలన్నా డీ.ఎల్.ఎస్.ఏ హనుమకొండ జిల్లా పక్షాన ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఆశ్రమం నిర్వాహకురాలు బండా రామలీల మాట్లాడుతూ, మానసిక దివ్యాంగుల పిల్లల నిర్వహణకు దాతల సహాయం మరింత అవసరమని, అప్పుడే వారికి మరింత మెరుగైన సేవలు అందించగలమని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్జి డాక్టర్ పట్టాభి రామారావు, డాక్టర్ కరుకాల అనితా రెడ్డి, క్షమా దేష్ పాండే, జిల్లా ఆరోగ్యధికారి అప్పయ్య, డీడబ్ల్యూఓ జయంతి, సుధాకర్, శ్రీకాంత్, ప్రవీణ్, ఆశ్రమం నిర్వాహకులు బండ రామలీల, పద్మ, సదానందం, కళ్యాణ్, ప్రహసిత్, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రవీణ్ కుమార్‌కు సిల్వర్ జూబ్లీ అవార్డు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లా బాలల పరిరక్షణ విభాగం (మిషన్ వాత్సల్య)లో బాలల పరిరక్షణ అధికారిగా సేవందిస్తున్న సౌరం ప్రవీణ్ కుమార్ను ప్రిన్సిపల్ జిల్లా జడ్జి డాక్టర్ కె. పట్టాభి రామారావు ఘనంగా సన్మానించారు. శనివారం హనుమకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మనోన్యాయ లీగల్ ఎయిడ్ క్యాంపు అనంతరం ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. సిరి స్వచ్ఛంద సంస్థ, అన్నమనేని మేఘాంశ్ ఫౌండేషన్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో, ప్రవీణ్ కుమార్ గత ఇరవై ఐదు సంవత్సరాలుగా సామాజిక, సాహిత్య, సాంస్కృతిక రంగాలతో పాటు వృత్తిపరంగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా సిల్వర్ జూబ్లీ అవార్డుతో సన్మానించారు. ఈ సందర్భంగా జడ్జి డాక్టర్ కె. పట్టాభి రామారావు మాట్లాడుతూ, ప్రవీణ్ కుమార్ బాలల రక్షణ, సంరక్షణ కోసం మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి క్షమా దేశ్ పాండే, జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ అధ్యక్షురాలు కె. అనితా రెడ్డి, డీఎంహెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, సిరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పరికి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో రోడ్డు విస్తరణ పనులు

**కార్పొరేటర్ మామిండ్ల రాజు**



**వరంగల్ వాయిస్, న్యూ శాయంపేట :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 31వ డివిజన్, న్యూ శాయంపేట ప్రాంతం అభివృద్ధి కోసం చేపట్టనున్న ప్రధాన రహదారి విస్తరణ పనులకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు కోరారు. న్యూ శాయంపేటలోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రైల్వే ట్రాక్ వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం త్వరలో ప్రధాన రహదారి అభివృద్ధి పనులు జరగనున్నాయని కార్పొరేటర్ తెలిపారు. గత 30 ఏళ్ల క్రితమే కార్పొరేషన్‌లో విలీనమైనా, తమ గ్రామం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో ఈ రోడ్డు అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న గృహ నివాసులు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయి నష్టపోయిన బాధితులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సహకారంతో డబుల్ బెడ్‌రూములు ఇప్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. నష్టపోయిన వారు తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ట్రాఫిక్ రద్దీ రీత్యా ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని, ఇది కడిపికొండ, ఉర్సుగుట్ట, అమ్మవారిపేట వంటి సమీప గ్రామాలకు ప్రధాన మార్గంగా మారుతుందని తెలిపారు. న్యూ శాయంపేట కూడలి (సర్కిల్) వద్ద ఎన్నో ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో, ట్రాఫిక్, బల్దియా ఆధ్వర్యంలో ఇప్పటికే జంక్షన్‌ను ఏర్పాటు చేశామని, త్వరలోనే ఈ కూడలి అభివృద్ధి పనులు సైతం చకచకా పూర్తవుతాయని కార్పొరేటర్ మామిండ్ల రాజు పేర్కొన్నారు.

# విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, దేశంలోని చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని డోర్నకల్ సీఐ చంద్రమౌళి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులు, రక్షణ గురించి వివరించారు. ముఖ్యంగా బాలికలు చట్టాలపై అవగాహన పెంచుకుంటే ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. సీఐ చంద్రమౌళి విద్యార్థులకు పలు ముఖ్య అంశాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, సమాచార హక్కు చట్టం వంటి కీలక చట్టాల గురించి వివరించారు. ఏదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు వెంటనే డయల్ 100కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచించారు. సైబర్ నేరాలు, గుడ్ అండ్ బ్యాడ్ టచ్ గురించి జాగ్రత్తలు చెప్పారు. గంజా, గుట్కా, గుడుంబా వంటి చెడు వ్యసనాలకు, ఆన్‌లైన్ గేమింగ్‌కు దూరంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియాలో (ట్విట్టర్,



ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్) సమయాన్ని వృథా చేయకుండా, శ్రద్ధగా చదువుపై దృష్టి పెట్టాలన్నారు. మైనర్లు వాహనాలు నడపకూడదని, భవిష్యత్తులో ఇబ్బందులు పడకుండా అంకితభావంతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకై తెగించి పోరాడుదాం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీసీ రిజర్వేషన్ల సాధనకై ఎంతకైనా తెగించి పోరాడి విజయం సాధిస్తామని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు అన్నారు. శనివారం బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు మద్దతుగా వరంగల్‌లో సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. శివనగర్ తమ్మెర భవన్ నుంచి బయలుదేరిన కార్యకర్తలు అండర్ బ్రిడ్జ్ రోడ్, స్టేషన్ రోడ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా వరంగల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి బంద్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వెంకట్రాములు ప్రసంగిస్తూ, బీసీలలో చైతన్యం వెల్లివిరుస్తోందని, ఎవరెన్ని మాయమాటలు చెప్పినా మోసపోరని స్పష్టం చేశారు. తెలంగాణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలందరూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని ఐక్యతను ప్రదర్శించారని తెలిపారు. బీసీ ఉద్యమ చరిత్రలో ఇది ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి ప్రసంగిస్తూ, తెలంగాణ బీజేపీ నాయకులు కేంద్రాన్ని ఒప్పించి బీసీల డిమాండ్స్‌ను అమలు చేయకుంటే వారికి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. బంద్ కార్యక్రమంలో సీపీఐ, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్, గుండె బద్రి, తోట చంద్రకళ, సంఘీ ఎలేందర్, వలభోజు వెంకన్న, జన్ను రవి, టి. జాన్ పాల్, ఓర్సు రవి, ఎండీ అక్బర్ పాషా, బెజ్జంకి యాకాంబ్రాచారి, పరికరాల రమేష్, ల్యాదల్ల శరత్, లావుడ్యా దస్రు, సుంకరి భవాని, సువర్ణ, శ్వేత, యాకూబ్, బాణాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల హామీపై చిత్తశుద్ధి లేదు



**వరంగల్ వాయిస్, శాయంపేట :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బంద్‌కు మద్దతు తెలుపుతూ శాయంపేట మండలంలో బీజేపీ నాయకులు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసిందని ఆరోపించారు. మోసపూరిత హామీలతో కాలం వెళ్లబుచ్చుతోందే తప్ప, కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద ఎలాంటి చిత్తశుద్ధి లేదని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, జిల్లా ఓబీసీ మోర్చా నాయకులు ఉప్పు రాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, కురాకుల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ..



**వరంగల్ వాయిస్, దామెర :** బీసీ సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బంద్ పిలుపులో భాగంగా దామెర మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, దుకాణాలు బంద్ చేయించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కాలయాపన చేయకుండా బీసీలకు తక్షణమే 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గండు రామకృష్ణ (రాము), మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ జడ్పీటీసీ గరిగే కల్పనా కృష్ణమూర్తి, సమన్వయ కమిటీ సభ్యులు దామెరప్పుల శంకర్, పున్నం సంపత్, మండల యూత్ అధ్యక్షులు పెంచాల రాజేందర్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం సదానందం పాల్గొన్నారు.

# బంద్ కు మద్దతుగా బీసీ ఉద్యోగులు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం బీసీ జేఏసీ తలపెట్టిన 'బంద్ ఫర్ జస్టిస్'కు మద్దతుగా బీసీ ఉద్యోగులు నిరసన తెలిపారు. ప్రభుత్వ ఐటీఐ కళాశాల వరంగల్ ప్రాంగణంలో భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ బుసిగొండ ఓంకార్ మాట్లాడుతూ సబ్బండ బీసీ కులాల ఐక్య ఉద్యమాలతోనే బీసీ రిజర్వేషన్లు సాధించుకోగలమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అవుతున్నా, మెజారిటీ సమాజమైన బీసీలకు రాజకీయ రంగంలో వాటా లేకపోవడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ మంగనూరి చందర్, ట్రైనింగ్ ఆఫీసర్లు రమేష్ కుమార్, చంద్రమోహన్, శ్రీనివాస రావు, వెంకటేశ్వర రావు, జ్యోతిలక్ష్మి, మల్లేశం, విష్ణు వర్దన్, డిప్యూటి ట్రైనింగ్ ఆఫీసర్లు సతీష్ బాబు, రమేష్ యాదగిరి, జగదీష్, రవీందర్, రమేష్ బాబు, సలీమ్ సంజీవ, విజయ్ కుమార్, శ్రవణ్, సురేష్, రవివర్మ, అఖిల్, శ్రీకర్, శ్రీకాంత్ ధశరథమ్, సుధాకర్, నిశాకర్, అజిత్, మహేష్, రేవంత్, పెద్ద ఎత్తున మహిళ ఉద్యోగులు లలిత కుమారి, శ్రీలత, సునీత, మాలతి, సుధారాణి, కనకతార, నాగరాణి, అనిత, మెహ్రాజ్, మౌనిక, శ్రీవిద్య తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్ని పార్టీలు ద్వంద్వ వైఖరి విడనాడాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల విషయంలో అగ్రవర్ణ ఆధిపత్య పాలక పార్టీల వైఖరిని నిరసిస్తూ, ఆ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ శనివారం వరంగల్ పట్టణంలో వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్ విజయవంతమైంది. ఎంసీపీఐ(యూ), సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, సీపీఐ ఎంఎల్ మాస్ లైన్, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ వంటి పలు వామపక్షాల ఆధ్వర్యంలో నాయకులు నిరసన ప్రదర్శన నిర్వహించి, హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళన చేపట్టారు. న్యూ డెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు అధ్యక్షతన జరిగిన ఈ ఆందోళనలో ఆయా పార్టీల జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్, కొత్తపెల్లి రవి, ఎలకంటి రాజేందర్, అక్కనపెల్లి యాదగిరి ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి మాలోత్ సాగర్, న్యూ డెమోక్రసీ నాయకులు గంగుల దయాకర్, బండి కోటేశ్వర్, మాస్ లైన్ జిల్లా నాయకులు చిర్ర సూరి, లిబరేషన్ నాయకులు రవిరాకుల ప్రసంగి, ప్రజా సంఘాల నాయకులు ఐతం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి బీసీ నేతల వినతి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం శనివారం చేపట్టిన 'బంద్ ఫర్ జస్టిస్' సందర్భంగా బీసీ నాయకులు హనుమకొండలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లకు అడ్డుపడుతూ, సామాజిక న్యాయానికి విఘాతం కల్పిస్తున్న వారికి మంచి బుద్ధి కలగాలని బలహీన వర్గాల సమాజం కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. రిజర్వేషన్ల లక్ష్యాలను అర్థం చేసుకోలేని వారు తమ దశాబ్దాల రాజకీయ ఆధిపత్యానికి గండి పడకుండా అడ్డుకుంటూ అన్యాయం చేస్తున్నారని బీసీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, బీసీ ఐక్య సంఘర్షణ సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎదునూరి రాజమౌళి, కేయూ బీసీ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడ్డం కృష్ణయ్య తదితరులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు వివిధ రూపాలలో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తుంటామని వారు తెలియజేశారు. బంద్ విజయవంతానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీని భూస్థాపితం చేయాలి




**వరంగల్ వాయిస్, జనగామ :** బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు మద్దతుగా శనివారం జనగామ జిల్లా కేంద్రంలో సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు బంద్ చేయిస్తూ ఈ ర్యాలీ సాగింది. అనంతరం నెహ్రూ పార్క్ వద్ద జరిగిన సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి రాజారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి కనకా రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ద్రోహం చేస్తున్న బీజేపీ పార్టీని ప్రజలు భూస్థాపితం చేయాలని, ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలను అడుగడుగునా నిలదీయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి, బీసీల రిజర్వేషన్ బిల్లును బీజేపీ ప్రభుత్వం వెంటనే పార్లమెంట్‌లో చట్టం చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణలో బీజేపీని భూస్థాపితం చేయక తప్పదని హెచ్చరించారు. సీపీఐ టౌన్ కార్యదర్శి చొప్పరి సోమయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్‌తో పాటు ఆకుల శ్రీనివాస్, మోటె శ్రీశైలం, యాకూబ్, అహల్య నాయకులు పాల్గొన్నారు.

# ఎస్‌డీఎల్‌సీ చౌరస్తాలో ధర్నా




**వరంగల్ వాయిస్, కేయూ :** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో బీసీ సంఘాలు తలపెట్టిన బంద్‌కు మద్దతుగా కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ)లో తరగతుల బహిష్కరణ జరిగింది. కేయూ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం, డీఎస్ఏ, బీఎస్ఎఫ్, బీఆర్ఎస్వీ, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్ అసోసియేషన్, పీడీఎస్‌యూ వంటి వివిధ విద్యార్థి, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తరగతులను బహిష్కరించి, ఎస్‌డీఎల్‌సీ చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేయూ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్, ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి సోల్తి కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవోను గవర్నర్ నిలుపుదల చేయడం ద్వారా బీసీల నోటికాడ ముద్దను కేంద్ర ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు. తక్షణమే రాజ్యాంగ సవరణ చేసి, బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని వారు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తాళ్లపెల్లి నరేష్ గౌడ్, లంక రాజగోపాల్, శ్రవణ్, శివ నాస్తిక్, నర్సింహరావు, సుధగాని మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

శనివారం, అక్టోబర్ 18, 2025

# ఏఐటీయూసీ నిరసన ర్యాలీ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీసీ జేఏసీ పిలుపు మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం శనివారం జరిగిన రాష్ట్ర బంద్ హనుమకొండ చౌరస్తాలో సంపూర్ణంగా విజయవంతమైంది. ఈ బంద్‌లో వ్యాపారులు, యాజమాన్య వర్గాలు, కార్మికులు ఐక్యంగా పాల్గొనడం ద్వారా హనుమకొండ చౌరస్తా బీసీ ఐక్యత చిహ్నంగా మారిందని షాప్ అండ్ షాపింగ్ మాల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) నాయకులు తెలిపారు. ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి, టీడీపీ, బీఆర్ఎస్ సౌత్‌జోన్ నాయకుల ఆధ్వర్యంలో "42% బీసీ హక్కు ఇప్పుడే!", "కేంద్రం బిల్లు ప్రవేశపెట్టు!" అనే నినాదాలతో షాపులను శాంతియుతంగా మూసివేయించి బంద్‌ను జయప్రదం చేశారు. అనంతరం ఏఐటీయూసీ హనుమకొండ జిల్లా సమితి అధ్యక్షులు వేల్పుల సారంగపాణి యాదవ్ మాట్లాడుతూ, తెలంగాణలో 42% బీసీ రిజర్వేషన్లను రక్షించుకోవడమే తమ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చీకటి రాజు, బీఆర్ఎస్ సౌత్‌జోన్ నాయకులు పులి రజినీ కాంత్, కార్మిక సంఘం నేత పంకేర్ల కుమారస్వామియాదవ్, షాప్స్ అండ్ షాపింగ్ మాల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# నడికూడలో కాంగ్రెస్ నిరసన



**వరంగల్ వాయిస్,నడికూడ :** తెలంగాణ జేఏసీ పిలుపు మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం శనివారం నడికూడ మండల కేంద్రంలో బీసీ బంద్‌ను విజయవంతంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లుపై చూపిస్తున్న నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన 42% రిజర్వేషన్లు సాధించాలనే డిమాండ్‌తో బస్ స్టాండ్ వద్ద నిరసన తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డా. మాలహల్ రావు, పరకాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, మండల మహిళా అధ్యక్షురాలు భోగం కమల, మండల సమన్వయ కమిటీ సభ్యులు పెద్దబోయినా రవీందర్ యాదవ్ పాల్గొన్నారు.

# పసరగొండలో మిర్చి తోటల సందర్శన



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని పసరగొండ గ్రామంలో శనివారం మిర్చి తోటలను సందర్శించి, రైతులకు సస్యరక్షణ చర్యలపై వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈఓ) సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణతో పాటు రైతులు మేడిపల్లి కుమారస్వామి, మేడిపల్లి నాగరాజు పాల్గొన్నారు. ప్రస్తుతం మిర్చి తోటల్లో రసం పీల్చే పురుగులు, క్రింది ముడత, పై ముడత ఉధృతిని గమనించినట్లు ఏఈఓ తెలిపారు. వీటి నివారణ, యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు. పురుగుల నివారణకు: ఫిప్రోనిల్ మరియు ఇమిడాక్లోప్రిడ్ మందులను 40 గ్రాములు, 1500 పీపీఎం వేప నూనెలో కలిపి ఒక ఎకరానికి పిచికారి చేయాలి. సూక్ష్మధాతు లోప నివారణకు: ఫార్ములా 4 లేదా ఫార్ములా 6 లేదా స్వర్ణ పాల్ ఒక కేజీని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

# ఉపాధి శిక్షణలతో మెరుగైన అవకాశాలు


◆ కార్పొరేటర్ సోదా కిరణ్



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మహిళలకు అందించే ఉపాధి శిక్షణల ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయని 53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్ అన్నారు. శనివారం సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ (గోపాలపురం, హనుమకొండ) ఆధ్వర్యంలో, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో సమ్మయ్య నగర్ కమ్యూనిటీ హాలులో నిరుపేద మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ ఎస్. కిరణ్ మాట్లాడుతూ మహిళలు ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను వినియోగించుకొని స్వయం ఉపాధిని ఎంచుకోవాలని సూచించారు. తద్వారా వారు ఆర్థికంగా తమ కుటుంబాలను బలోపేతం చేసుకుంటారని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి కె.జయంతి మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అందిస్తున్న ఈ శిక్షణ అభినందనీయమన్నారు. మహిళలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హనుమకొండ ట్రిబ్యునల్ సభ్యులు డాక్టర్ కె. అనితారెడ్డి, ఎఫ్.ఎం.ఎం. సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బత్తుల కరుణ కూడా ప్రసంగించారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హాజరైన సుమారు 50 మంది మహిళలకు కార్పొరేటర్ మరియు అతిథులు కుట్టు శిక్షణ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మహిళా విభాగం కన్వీనర్ మారెపెల్లి రజని, కార్యదర్శి తేరాల యుగంధర్, తాడూరి లక్ష్మీనారాయణ, గోకారపు రాజేందర్, శ్రీనివాసమూర్తి, ప్రేరణ సంస్థ కార్యదర్శి పెండ్లి ఉపేందర్ రెడ్డి, ఎర్ర శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తితో కలెక్టర్, ఎస్పీ భేటీ

■ అండర్ ట్రయల్ ఖైదీలు, న్యాయ అంశాలపై సమీక్ష



**వరంగల్ వాయిస్, మల్హర్/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఛైర్‌పర్సన్ సి.హెచ్. రమేష్ బాబుతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్.పి. కిరణ్ ఖరే శనివారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ప్రధానంగా అండర్ ట్రయల్ ఖైదీలు (విచారణ ఖైదీలు) మరియు ఇతర న్యాయపరమైన అంశాలపై సమీక్షించారు. న్యాయ, పరిపాలన మరియు రక్షణ పరమైన అంశాలపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి కలెక్టర్, ఎస్.పి.లకు పలు కీలక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎ. నాగరాజ్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, సీఐ. నరేష్ కుమార్, స్పెషల్ పీపీ ఎన్. విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

▪ పోచమ్మైదాన్‌లో మున్నూరు కాపుల ధర్నా




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** సమాజంలో తాము ఎంత శాతం ఉన్నామో అంతే వాటా కావాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహిస్తున్న బీసీ బంద్‌లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మున్నూరు కాపులంతా కలిసి వరంగల్ పోచమ్మైదాన్‌లో ధర్నా, మానవహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మున్నూరు కాపు విద్యార్థి వసతిగృహ ఎడ్యుకేషన్ కమిటీ మాజీ సభ్యులు డా.హరి రమాదేవి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల తీరు బీసీ సమాజాన్ని మోసం చేసే విధంగా ఉందని ధ్వజమెత్తారు. "చట్టబద్ధత లేని జీవోలు ఇచ్చి రాష్ట్ర ప్రభుత్వం, ఆ చట్టానికి పార్లమెంటు ఆమోదం కల్పించి 9వ షెడ్యూలు ద్వారా సాధికారత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న కేంద్రం రెండూ కూడా బీసీ రిజర్వేషన్ల పట్ల దొంగాటలాడుతున్నాయని" ఆమె విమర్శించారు. బీసీలంతా పార్టీలకతీతంగా ఐక్యమై రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. మున్నూరు కాపు నాయకుడు గడ్డం రమేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం కావాలని తీర్మానం చేసిందని, దీనిని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మున్నూరు కాపు యువత అధ్యక్షులు నీలం రాజు కిషోర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కావాలని తీర్మానం చేసిన తర్వాత కొందరు రెడ్డిలు హైకోర్టులో కేసు వేసి అడ్డుకునే ప్రయత్నం చేయడం వల్లే ఈ సమస్య వచ్చిందని అన్నారు. బీసీలు ఎంతమంది ఉన్నారో వారికి వచ్చే వాటా ప్రకారం రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం మున్నూరు కాపు కోఆర్డినేటర్ పోతు కుమారస్వామి మాట్లాడుతూ, సర్పంచులు, ఎంపీటీసీలే కాకుండా స్థానిక శాసనసభ, పార్లమెంట్లో కూడా 42% సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తోట తిరుపతయ్య, కామిశెట్టి కోటేశ్వరమ్మ, కేదాల జనార్ధన్ పద్మ, మేడిది మధుసూదన్, సాగర్ల శ్రీనివాస్, కొరివి పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో మహిళలు చొరవ చూపాలి



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** అంతర్జాతీయ పేదరిక నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని, వరంగల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. సాయి కుమార్ ఆదేశాల మేరకు రంగశాయిపేటలోని మహిళా స్వశక్తి భవన్ లో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనలో మహిళలు ప్రత్యేక చొరవ చూపాలని పిలుపునిచ్చారు. నిరక్షరాస్యత, నైపుణ్యాలను సద్వినియోగం చేసుకోకపోవడం వంటి కారణాల వల్లనే పేదరికం పెరుగుతుందని సురేష్ తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడడానికి స్వయం ఉపాధి పథకాలను అనుసరించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమై మహిళా సాధికారతకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యుసి మెంబర్ దామోదర్, కాకతీయ సేవా సమితి ప్రెసిడెంట్ మండల నరసింహారాములు, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రటరీ రాజేంద్రప్రసాద్, మహిళా కార్యదర్శి విజయ కుమారి, కరుణాకర్, కేదల పద్మ, జగ్గారావు, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, పూర్ణచందర్, వీరస్వామి, సత్యనారాయణతో పాటు వివిధ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# బోర్ కొట్టి కొత్తగా ట్రైచేసా..

## నిర్మొహమాటంగా చెప్పేసిన సమంత

ఇండస్ట్రీలో సమంత స్టార్ హీరోయిన్ గా ఏ రేంజ్ కు ఎదిగిందో అందరికీ తెల్సిందే. గత కొంతకాలంగా ఆమె సినిమాలకు దూరంగా ఉన్నా కూడా ఆమె స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరని చెప్పవచ్చు. ఇక కొంతమంది హీరోయిన్లు తమ తప్పులను ఒప్పుకోవడానికి కష్టపడుతుంటారు. కానీ, సామ్ అలా కాదు.. తాను తప్పులు చేశానని బహిరంగంగా ఒప్పుకుంది. ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్ లో పాలుపంచుకున్న సమంత తన మనసులోని భావాలను ఏ మాత్రం దాచుకోకుండా చెప్పుకొచ్చింది. తన కెరీర్ బిగినింగ్ నుంచి ఇప్పటివరకు తన జీవితంలో జరిగిన ప్రతి విషయం ప్రజలకు తెలిసేలాగే జరిగిందని, ట్రోల్స్ ఎన్ని వచ్చినా ఎదుర్కొని నిలబడినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరికీ ఓ ఆశయమంటూ ఉండాలని, అందుకు తగ్గ సదుద్దేశం కూడా తోడవ్వాలని సమంత చెప్పుకొచ్చింది. ఇక సామ్ కెరీర్ ను మార్చిన విషయం పుష్ప లో ఐటెం సాంగ్ చేయడం. ఇది ఆమెపై ట్రోలింగ్ ను మరింత పెంచింది. నాగ చైతన్యతో విడాకులు తీసుకున్నాకా బయట ఎక్కడా కనిపించని సామ్.. ఊ అంటావా.. ఊఊ అంటావా సాంగ్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అది పూర్తిగా తన డెసిషన్ అని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు మూస పాత్రలు చేసి కొత్తగా ఏదైనా చేయాలనుకున్నప్పుడు ఈ సాంగ్ ఆఫర్ వచ్చిందని, ఐటెంసాంగ్ చేస్తే ఎలా ఉంటుందో చూడడానికే ఆ సాంగ్ చేసినట్లు తెలిపింది. ఇక సామ్ తన బాడీ గురించి చెప్పుకొచ్చింది. తాను సెక్సీగా ఉంటానని నాకే అనిపించదని, అందుకే డైరెక్టర్స్ సైతం బోల్డ్ రోల్స్ ఇవ్వలేదని చెప్పుకొచ్చింది. ఇప్పటివరకు తన జీవితంలో ఎదురైన ఎదురుదెబ్బలను పాఠాలుగా గుర్తు చేసుకుంటూ ముందుకు సాగుతాననీ తెలిపింది. ప్రస్తుతం సామ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.

# స్వయంగా చేయడమే ఇష్టం

## అందుకే 119 కుట్లు పడ్డాయి: విశాల్



తన శరీరానికి ఇప్పటివరకూ 119 కుట్లు పడ్డాయని నటుడు విశాల్ తెలిపారు. సినిమాల్లో ఎంతటి స్టంట్స్ అయినా స్వయంగా చేస్తానని, డూప్‌తో చేయించడం తనకు ఇష్టం లేదన్నారు. ఆయా యాక్షన్ సీక్వెన్స్‌ల్లో గాయాల కారణంగా అన్ని కుట్లు పడినట్టు తెలిపారు. తాజాగా పాల్గొన్న ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయాలు పంచుకున్నారు. నటుడు అర్జున్‌తో తనకున్న అనుబంధం, హిట్ మూవీ 'పందెం కోడి' అవకాశం తనకెలా వచ్చిందో గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతానికి ఈ పాడ్‌కాస్ట్ ప్రోమో వీడియో విడుదలైంది. 'మదగజరాజ'తో ఈ ఏడాది విజయాన్ని అందుకున్న విశాల్.. ప్రస్తుతం 'మకుటం'లో నటిస్తున్నారు. ఇది ఆయనకు 35వ చిత్రం. దర్శకుడు రవి అరసుతో విభేదాలు తలెత్తాయని, దీంతో ఆ సినిమాని తానే తెరకెక్కించాలన్న ఆలోచనలో విశాల్ ఉన్నట్టు కోలీవుడ్ వర్గాల టాక్. నటి ధన్సికతో విశాల్ నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. త్వరలోనే ఏడడుగులు వేయనున్నారు.

# సరదాగా సాగే.. ప్రేమకథ

## కిరణ్ అబ్బవరం..కె ర్యాంప్




జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస చిత్రాలు చేసుకుంటూ పోతున్నాడు హీరో కిరణ్ అబ్బవరం . ఇండస్ట్రీలో అడుగుపెట్టిన ఐదేళ్లలోనే పది చిత్రాలు పూర్తి చేశాడు. తన కథల ఎంపిక బాగా ఉన్నా ఏదో కలిసి రావడం లేదు. గతేడాది 'క' తో సూపర్ హిట్ అందుకున్న కిరణ్ తదుపరి 'దిల్‌రుబా'తో ఘోర పరాజయం ఎదుర్కొన్నాడు. ఇప్పుడు 'కె`ర్యాంప్' అంటూ వచ్చాడు. యుక్తి తరేజా కథానాయికగా జైన్స్ నాని దర్శకత్వంలో రాజేష్ దండా `శివ బొమ్మకు నిర్మించిన ఈ చిత్రం దీపావళి కానుకగా శనివారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. కుమార్ అబ్బవరం (కిరణ్ అబ్బవరం) పెద్ద వ్యాపారవేత కృష్ణ (సాయికుమార్) గారాల బిడ్డ. పెద్దగా చదువు అబ్బట్లేదని, అల్లరి చిల్లరిగా తిరుగుతున్నాడని కేరళలోని కాలేజ్ లో జాయిన్ చేస్తాడు తండ్రి. అక్కడ తొలి చూపులోనే మెర్సీ జాన్ (యుక్తి తరేజా)తో ప్రేమలో పడతాడు కుమార్.

ఆమెకు జీవితకాలం తోడుంటానని వరమిచ్చేస్తాడు. అసలు మెర్సీ ఎవరు? ఏంటి? అని చూడకుండా ప్రేమలో దిగిన కుమార్ తన ప్రేయసికి ఉన్న సమస్యతో ఇబ్బందులకు గురవుతాడు. అసలు జాన్ కున్న సమస్య ఏంటి? వారిద్దరూ ఒకటయ్యారా? లేదా? అల్లరి చిల్లరిగా తిరిగే కుమార్‌కు తండ్రి విలువ తెలిసివచ్చిందా? అనేది ఈ సినిమా . చదువురాని కుర్రాడు, అతని ప్రేమ, ఆ తర్వాత వచ్చే చిక్కుముడులు రొటీన్ గా ఉండే సినిమా కథే. అయితే ఈ ప్రేమకథలో సమస్య అమ్మాయితోనో, అమ్మాయి కుటుంబంతోనో కాదు. అమ్మాయికి ఉన్న మానసిక రుగ్మత. దానిని హీరో ఎలా పరిష్కరించాడు. తన ప్రేమను ఎలా నిలబెట్టుకున్నాడు అన్నది ఎంటర్‌టెయిన్‌మెంట్ యాంగిల్ లో చూపించాడు దర్శకుడు. లాజిక్కులు వెతకొద్దని ముందుగానే చెప్పేశాడు. నిజం చెప్పాలంటే లాజిక్కులు లేకుండా నవ్వుకోవడానికి తీసిన సినిమా ఇది. ఫస్టాఫ్ అంతా కాలేజ్, ప్రేమాయణం, హీరోయిన్ సమస్యను రివీల్ చేయడంతో సోసోగా సాగింది. సెకండాఫ్ నుంచి స్పీడ్ అందుకుంది. ఫస్టాఫ్, సెకెండాఫ్ రెండిరటిలో కూడా నరేశ్ పై చిత్రీకరించిన ట్రాక్ థియేటర్లలో నవ్వులు పూయించింది. నిజానికి ఈ ట్రాక్ నరేశ్ నిజజీవితానికి కూడా కనెక్ట్ అయ్యేలా ఉండటంతో మరింతగా పండిరది. సెకండాఫ్ లో కామెడీ తో పాటు క్లైమాక్స్ లో ఎమోషన్స్ ఉండటంతో థియేటర్ నుంచి బయటకు వచ్చే ఆడియన్ ఫీల్ తో బయటకు వస్తాడు. ఇక హీరోయిన్, హీరో తండ్రికి సంబంధించిన సీన్స్ భావోద్వేగాన్ని కలిగిస్తాయి. ఇక అడల్ట్ జోక్స్ బోలెడు. అయితే చివరలో హీరోయిన్ మానసిక రుగ్మతకు చూపించిన సొల్యూషన్ కన్విన్సింగ్ గానే ఉంది. జీవితంలో ఓ లక్ష్యం లేకుండా అల్లరి చిల్లరిగా తిరిగే కుర్రాడి పాత్రలో కిరణ్ అబ్బవరం బాగానే నటించారు. ఫస్ట్ టు లాస్ట్ కుమార్ పాత్రకు తగిన న్యాయం చేశాడు. ఈ చిత్రంలో భుజాలు కదుపుతూ ఓ కొత్త మేనరిజం మెయి□`టనైన్ చేశాడు. నిజానికి అదొక ఎలివేషన్ లా ఉంది. మెర్సీ జాన్ పాత్రలో యుక్తి తరేజా కూడా చక్కగా చేసింది. సాధారణంగా కనిపిస్తూ.. తను అనుకున్నది సమయానికి జరగకపోతే నానా యాగీ చేసేసే డిజార్డర్ ఉన్న అమ్మాయిగా మెప్పించింది. గ్లామర్ గాను ఉంది, హీరోతో కెమిస్ట్రీ కూడా పండిరచింది. నరేష్ ఎప్పటిలాగే తన పని తాను చేసుకుపోయారు. ఆ పాత్రకు రాసిన సైటైర్లు, కామెడీ ట్రాక్స్ కి నవ్వని వారుండరు. హీరోకి తండ్రిగా, వ్యాపారవేత్తగా సాయి కుమార్ డీసెంట్ రోల్ ప్లే చేశారు. వెన్నెల కిశోర్ కనిపించింది కాసేపే అయినా రచ్చ రచ్చ చేశాడు. సతీష్ రెడ్డి మాసం సినిమాటోగ్రఫీ బావుంది. కేరళ విజువల్స్ బాగా క్యాప్చర్ చేశారు. సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ ఆర్ఆర్ పతాక సన్నివేశాల్లో ఎలివేట్ అయింది. పాటలు బాగుండి విజువల్గా ఆకట్టుకున్నాయి. రొటీన్ లవ్ స్టోరీ ని దర్శకుడు తెరకెక్కించిన విధానం బాగుంది. ఇక వినోదాన్ని, భావోద్వేగాలను మేళవిస్తూ సినిమా జైన్స్ నాని సినిమా తీసిన విధానం అందరినీ అలరిస్తుందనే చెప్పవచ్చు.

# నాన్ స్టాప్ గా.. రెండున్నర గంటలు

## జోరు కొనసాగిస్తోన్న రష్మిక



ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో రష్మిక జోరు కనిపిస్తోంది. గతేడాది చివర్లో 'పుష్ప 2'తో బాక్సాఫీస్ బరిలో మెరుపులు మెరిపించిన ఈ నాయిక.. ఈ ఏడాది ఇప్పటికే 'ఛావా', 'కుబేర' చిత్రాలతో వరుస విజయాలు ఖాతాలో వేసుకుంది. ఇప్పుడామె రెండు వారాల వ్యవధిలోనే వరుసగా రెండు సినిమాలతో సినీప్రియుల్ని మురిపించేందుకు సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఆమె.. ఆయుష్మాన్ ఖురానా జంటగా ఆదిత్య సర్పోత్దార్ తెరకెక్కించిన బహుభాషా చిత్రం 'థామా'. 'ముంజ్యా', 'స్త్రీ 2' విజయాల తర్వాత మడాక్ హారర్ యూనివర్స్ నుంచి వస్తున్న కొత్త సినిమా కావడం.. ఇందులో రష్మిక బేతాళ ప్రపంచానికి సుందరిగా కనిపించనుండటం అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. మరి ఈ చిత్రంతో ఆమె మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంటుందా? లేదా? తెలియాలంటే ఈ నెల 21వరకు వేచి చూడక తప్పదు. ఈ సినిమా విడుదలైన మరో రెండు వారాలకే 'ది గర్ల్‌ఫ్రెండ్'గా మరో విభిన్నమైన చిత్రంతో సినీప్రియుల్ని పలకరించనుంది రష్మిక. ఇది ఆమెకి తొలి నాయికా ప్రాధాన్య సినిమా. రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించారు. 'థామా' సినిమా ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకొని 'యు/ఎ' సర్టిఫికెట్ లభించింది. పెద్దలతో కలిసి పిల్లలు చూసే ఆస్కారం ఉన్న ఈ సినిమా 16 సంవత్సరాల పైబడిన వారిని ఉద్దేశించిందనే అభిప్రాయం వ్యక్తం చేసింది సీబీఎఫ్సీ. 'థామా' సినిమాలో కొన్ని మాటలను సీబీఎఫ్సీ మ్యూచ్ చేసింది. చారిత్రక, పౌరాణిక పదాలు 'అలెగ్జాండర్, సికందర్, అశ్వద్ధామ' వంటి వాటిని తొలగించింది. అలానే లిప్ లాక్ సీన్ ను 30 శాతానికి తగ్గించమని పేర్కొంది. దీనితో పాటు రక్తాన్ని తాగే సమయంలో వచ్చే సౌండ్ ను కూడా మినిమైజ్ చేయమని కోరింది. ఈ మార్పులకు మేకర్స్ అంగీకరించడంతో 'యు/ఎ' సర్టిఫికెట్ ను ఇష్యూ చేసింది. 'థామా' మూవీ రన్ టైమ్ ను 2గంటల 30నిమిషాలకు మేకర్స్ లాక్ చేశారు. తెలుగులో దీపావళి సందర్భంగా విడుదలైన మరో మూడు చిత్రాలకు యు/ఎ సర్టిఫికెటే వచ్చింది. అయితే బోల్డ్ కంటెంట్, డబుల్ మీనింగ్ డైలాగ్స్ కారణంగా కిరణ్ అబ్బవరం నటించిన 'కె`ర్యాంప్'కు మాత్రం 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు.

# పిడికిలెత్తిన సకల జనులు

- 'పోరు'కు 'జై'కొట్టిన బీసీ బిడ్డలు..
- కదం తొక్కిన విద్యార్థులు

మేమెంతో... మాకంత అనే నినాదంతో 42 శాతం రిజర్వేషన్ వాటా, కోటా బరాబర్ తమదేనంటూ ఓబీసీ చైర్మన్, మాజీ కుడా చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ యాదవ్ నేతృత్వంలో హనుమకొండలో సామాజిక సంస్థలు, సబ్బండ కులాలు, విద్యార్థులు, మేధావులు ఓరుగల్లు వీధుల్లో కదం తొక్కారు. బహుజన జెండాలు, బీసీ రిజర్వేషన్ నినాదాలతో ఓరుగల్లు ఒక్కసారిగా పిడికిలి బిగించి గొంతెత్తి నినదించింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా మూసివేసి కార్మికులు, ఉద్యోగులు, విద్యార్థులు, మేధావి వర్గం అంతా పిడికిలి బిగించి పోరుగల్లు సమరానికి జై కొట్టింది....ఓబీసీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ గారు సహా యూనివర్సిటీ విద్యార్థులు, వివిధ కళాశాలల అధ్యాపకులు, ఆచార్యులు, కుల సంఘాల ప్రతినిధులు, సకల వర్గాలు, సబ్బండ కులాలు హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి భారీ ర్యాలీగా కదిలారు. ఈ సందర్భంగా సుందర్ రాజ్ యాదవ్ గారు మాట్లాడుతూ.. నాడు నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం కోసం విద్యార్థులు, ఉద్యమకారులు, మేధావులు, బీసీలు తెగించి కొట్లాడారని, నేడు తెచ్చుకున్న తెలంగాణలో జనాభాలో సగం ఉన్న బీసీలకు రాజ్యాధికారం కావాలని ఉద్యమించాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. దానిలో భాగంగా తొలి దశలో 42 శాతం రిజర్వేషన్ ను స్థానిక సంస్థల్లో సాధించాలని అందుకోసం సబ్బండ వర్గాలు పిడికిలి బిగించి పోరాటం చేయాలని కోరారు. ఈ రోజు తమ కోసం తాము బీసీలు ఉద్యమించాలని, ఇది సకల జనులకు, సబ్బండ కులాలకు ఆత్మగౌరవ పోరాటంగా మారిందని సుందర్ రాజ్ యాదవ్ గారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎగసి పడ్డ విద్యాసంస్థలు, విద్యార్థులు బీసీ బంద్ సందర్భంగా చీమల దండులా వందలాది మంది కదిలి వచ్చి భారీ ర్యాలీ నిర్వహించారు. రెండు గంటల పాటు ఎన్పీడీసీ ఎల్ ఆఫీస్, కాళోజీ సెంటర్ మీదుగా అదాలత్ సెంటర్ లోని అమరవీరుల స్తూపం వరకు చేరుకున్నారు. ప్రతీ ఉద్యమకారుడు బీసీ జెండా చేత పట్టుకుని, రిజర్వేషన్ సాధన నినాదాలతో హోరెత్తించారు. రెండు కిలోమీటర్ల మేర కిక్కిరిసిన ర్యాలీలో యువత, డాక్టర్లు, అడ్వకేట్లు , ఆటో కార్మికులు, మహిళలు, విద్యార్థినిలు ,పెద్ద ఎత్తున పాల్గొన్నారు...ఆందోళన కారుల నినాదాలు, బీసీ రిజర్వేషన్ ఆకాంక్షతో నాటి తెలంగాణ ఉద్యమం కళ్లముందు కదలలాడింది. నాటి ఉద్యమ స్వరూపాన్ని మేధావులు, విద్యార్థులు, ఉద్యమకారులు మరోసారి



ఆ స్ఫూర్తిని ఓరుగల్లు పురవీధుల్లో చాటారు. హైస్కూల్ టు హయ్యర్ ఎడ్యుకేషన్ వరకు విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల నుంచి కదిలి వచ్చారు. బీసీ బంద్ ర్యాలీలో ఓబీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం భాస్కర్, ఉపాధ్యక్షురాలు డాక్టర్ విజయలక్ష్మి, నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్, వేణుమాధవ్, మౌనిక గౌడ్, రాజేష్ కుమార్, తీగల భరత్ గౌడ్, అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు రాజయ్య యాదవ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, బీసీ ఉద్యమకారులు, విద్యార్థులు, అధ్యాపకులు, మేధావులు, కవులు, కళాకారులు, అన్ని కుల సంఘాల నాయకులు, సబ్బండ వర్గాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీల పాపం.. బీజేపీకి తగులుద్ది

□ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీసీల పాపం.. బీజేపీకి తగులుద్దని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు తోడు దొంగలన్నారు. వారు బీసీ ద్రోహులు అంటూ పెద్ద ఎత్తున నినదించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఏకమై బీసీ రిజర్వేషన్ల ఉద్యమాన్ని ఉధృతం చేసేందుకు బీసీ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం బంద్ ఫర్ జస్టిస్ పేరిట నిర్వహించిన రాష్ట్ర బంద్ లో భాగంగా కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రేథిఫైల్ బస్టాండ్ వద్ద జరిగిన బీసీ ధర్నాలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పాల్గొని ప్రసంగించారు. ఎల్ఓపీ రాహుల్ గాంధీ ఆలోచన మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిందన్నారు. ముఖ్యమంత్రి ఒక రెడ్డి బిడ్డ అయినప్పటికీ చాలెంజ్ గా తీసుకొని బిల్లును తీసుకొచ్చారన్నారు. ఆర్డినెన్స్ తీసుకొచ్చినం... అసెంబ్లీలో బిల్లు పాస్ చేయించుకున్నం.. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్ధతు తెలిపిన బీజేపీ.. గవర్నర్ ఆమోదం తెలుపకుండా అక్కడ అడ్డుకుంటూ.. దొంగాట ఆట ఆడుతోందని విమర్శించారు. రాష్ట్ర గవర్నర్ ఒక్క సంతకం పెట్టి.. బీసీ బిల్లుకి ఆమోదం తెలిపి ఉంటే ఎక్కడా సమస్య వచ్చేది కాదన్నారు. ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు జరిగేవన్నారు. బీజేపీ డ్రామాలవల్లే బీసీల ఆశలన్నీ అడియాశలయ్యాయన్నారు. హైకోర్టులో.. సుప్రీంకోర్టులో ఈ బిల్లు అమలు కాకుండా బీజేపీ డబుల్ గేమ్ ఆడుతోందని విమర్శించారు. ఫైనల్ గా బీసీలకు కావాల్సింది న్యాయమైన వాటా అని... దాన్ని అమలు చేయాలని మంత్రి కొండా సురేఖ డిమాండ్ చేశారు.



## బంద్ కు విద్యార్థుల మద్దతు..

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పిలుపు మేరకు నగరంలోని 29 డివిజన్ లోని ఆంధ్ర బాలికోన్నత పాఠశాల విద్యార్థులు మద్దతుగా నిలిచారు. 29 డివిజన్ అధ్యక్షులు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో బట్టల బజార్, కాకతీయ టాకీస్, ఎంజీఎం, కేఎంసీ, ములుగు రోడ్డు మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంద్ లో భాగంగా ఆంధ్రబాలికోన్నత పాఠశాలలో తరగతులను బహిష్కరించారు. బంద్ కు మద్దతుగా విద్యార్థినులు ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాచర్ల రాము, తాళ్లపల్లి రమేష్, పూజారి కుమారస్వామి, గట్టు చందు, మామునూరి రాజు, ఇజ్జగిరి భీమ్రాజ్, మాల్వ రాజు, తైసిన్, సూరం గోపి, మైదం కర్ణాకర్, ముజీబ్, రెహమాన్, 29 డివిజన్ మైనార్టీ అధ్యక్షులు గొర్రె అరుణ్, వాసు, నక్క వివేక్, జావిద్, బిస్పాకా వరుణ్, మార్త కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## ర్యాలీలో కుప్పకూలిన కార్పొరేటర్

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** బీసీ జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపు మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ ఆకస్మికంగా అస్వస్థతకు గురయ్యారు. అక్కడికక్కడే కుప్పకూలి పడిపోయారు. దీంతో ర్యాలీలో పాల్గొన్న వారంతా ఒక్క సారిగా ఉలిక్కి పడ్డారు. అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్.శ్రీనివాస్, బస్వరాజు సారయ్య సహకారంతో వెంటనే సీపీఆర్ చేశారు. హుటాహుటిన ఆయనను కారులో సమీపంలోని సంరక్ష హాస్పిటల్‌కు తరలించారు. అక్కడే వివిధ వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు.

## సేంద్రియ రైతులకు సదుపాయాలు కల్పించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** జిల్లాలో సేంద్రియ పద్ధతులలో వ్యవసాయం చేస్తున్న రైతులు శనివారం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను ఆమె కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు పండించే ఉత్పత్తులు అమ్ముకోవడానికి శాశ్వత సదుపాయం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పూర్తి వివరాలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయకు తెలియ చేసినట్లయితే తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి అనసూయ, మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్, నేచురల్ మరియు ఆర్గానిక్ రైతు సంత బాధ్యులు భయ్యా సారయ్య, చిన్నాల అనిత, రైతులు ఇంద్రసేనారెడ్డి, వెంకన్న, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

### దీపావళి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్ జీఓస్..

హనుమకొండ జిల్లా టీఎన్ జీఓస్ యూనియన్ అధ్యక్షులు, ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల నేతలు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్, గౌరవ అధ్యక్షుడు శ్యామ్ సుందర్, రాష్ట్ర సంఘం నేత లక్ష్మీ ప్రసాద్ జిల్లా నేతలు రాజేష్ ఖన్నా, కలకోట్ల భారత్, ప్రణయ్, పృథ్వీ, సుధాకర్, నాగరాణి, గ్రేస్ తదితరులు పాల్గొన్నారు.



## లో వోల్టేజ్ సమస్య పరిష్కరించండి

□ ఎన్పీడీసీఎల్ సీఎండీకి కడియం శ్రీహరి వినతి

**వరంగల్ వాయిస్, స్టేషన్ ఘనపూర్ :** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఎన్పీడీసీఎల్ సీఎండి వరుణ్ రెడ్డిని కోరారు. హన్మకొండలోని ఎన్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో సీఎండీ వరుణ్ రెడ్డిని శనివారం ఆయన కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అనేక గ్రామాల్లో తరచుగా విద్యుత్ ఒత్తిడి తగ్గిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి కొత్త ఆపరేషన్ విభాగాలు, సబ్‌స్టేషన్ల మంజూరు అత్యవసరమని సూచించారు. జనగాం జిల్లాలోని జాఫర్‌గఢ్, లింగాల ఘన్‌పూర్, చిల్పూర్ మండలాల్లో ఒక్క ఆపరేషన్ విభాగం మాత్రమే ఉండడం వల్ల సేవలు సమయానికి అందడం లేదని ఎమ్మెల్యే తెలిపారు. అందుకే కొత్త విభాగాల మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com